Assembles Of The Living Elohim (1. Tim 3:15) India Presents............

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Editor & Publisher :
*Bro. Isaac E. Kusuma*
*Malikipuram - 533 253*
*E.G. Dist. (A.P.) India.*

Website : www.aotle-india.org
E-mail : isaacekusuma@gmail.com
Office : Ph : 98493 85038

Regd. Monthly Newspaper
**Postal Regd. No. /APM/01/2009-2011**
Valid upto 12/2009 Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**

To :

Volume : 13 ADAR - Nisan 5769 (March 2009) Pages : 4 Issue : 135

హెచ్చరిక :- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

# ఇండియాలో యషువ మెస్సీయ నామం

## ఎప్పుడు ఎక్కడ ఎవరికి బయలుపర్చబడింది ?

యషువ మెస్సీయ నామం అనే బోధ ఏదో నూతనమైనది కాదు లేక ఈ తరంలో ఎవరికో బయలుపర్చబడినది అంతకన్నా కాదు. ఈ నామం గూర్చి ఏదో క్రొత్త క్రొత్త అల్లికలు అల్లడంలో అసలు సత్యము లేదు. నిశితంగా పక్షపాత వైఖరి లేకుండా సత్యాన్వేషణతో బైబిలు చదివితే చాలా తేలికగా అందరికీ అర్థమవుతుంది.

**"బైబిలు ఆదిమ హెబ్రీ గ్రీకు భాషలలోనుండి భాషాంతరము చేయబడినది"** అని పరిశుద్ధ గ్రంథమునందు మనం చదవగలం. అసలైన నామములను తొలగించి తప్పుగా తర్జుమా చేసినట్లు చాలా తేలికగా మనం గ్రహించవచ్చును. భాష భాషకూ మన పేరు మారదు. మన పేరు అన్ని భాషలలోను అటులనే ఉండును. అలాంటప్పుడు మన రక్షకుని పేరు ఎలా మారింది? ఎవరు మార్చారు? అంటే ట్రాన్స్‌లేటర్స్/తర్జుమాదారులు అని వేరే చెప్పనక్కరలేదు. దీనికి పెద్ద గందరగోళం ఎందుకు? నిజం తెల్సుకొని వెంబడిస్తే సరిపోతుంది గదా? తెలుగులో యేసుక్రీస్తు, ఇంగ్లిషులో జీసస్‌క్రైస్ట్, హిందీలో ఈసామస్సి అయ్యిందా? అయితే మీపేరు తెలుగులో, ఇంగ్లిష్‌లో, హిందీలో మారుతుందా? మారదు అని ఖచ్చితంగా చెప్పగలం.

**ఉదా:-** యేసుపాదంను జీసస్‌పుట్ అనీ, ఏసన్నను జీసస్‌బ్రదర్ అనీ, యేసురత్నంను జీసస్ డైమండ్ అనీ తర్జుమా చేసి పిలవగలమా? అంతెందుకు ప్రపంచంలోని క్రైస్తవులందరూ (తెలియక అనేకమంది, తెలిసి కొంతమంది) పరమతండ్రి నామాన్ని ఉచ్చరిస్తూనే ఉన్నారు. అది ఎలాగంటే - **"హల్లెలూయ"** అనే పదం తెలియని క్రైస్తవులెవరూ ఉండరు. హల్లెలూయ అంటే అర్థం ఏమిటి? ప్రకటన 19:1లో **ప్రభువు**ను స్తుతించుడి అని ఉంది. హల్లెలూయా అనే పదాల్లో **ప్రభువు** అనే పదాన్ని ఏది సూచిస్తుందో యిప్పుడు చూద్దాం. **ప్రభువు** అంటే ఎవరు?

యెషయా 12:4 for YAH, the LORD, **ప్రభువు** అంటే య (యావె)

యెషయా 26:4 for is YAH, the LORD, **ప్రభువు** అంటే య (యావె)

ది ఓపెన్ బైబిల్‌లోనూ, ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ ఇంగ్లిష్ బైబిల్లోనూ కీర్తనలు 68:4లో ఇలా వుంది. By his name YAH, and rejoice before Him. His name YAH అని క్లియర్‌గా వ్రాయబడివుంది. అనేకమైన బైబిలు తర్జుమాలలో JAH అని ఉంది. అయితే "J" అనేపదం హిబ్రూలో లేదని ఋజువు అవ్వుతుంది. Y ఉండవలసిన చోట J అని పదం పెట్టి తర్జుమాదారులు చాలా పొరపాట్లు చేసారు.

**ఉదా:-** ఏసువా - Jesuva జేసువా    యరూషలేం - Jerusalem జెరుషలేం
యెహోవ - Jehovah జెహోవ    హల్లెలూయ - Hallelujah హల్లెలూజ
యెరికో - Jericho జెరికో

ఇలా చాలా పదాలు మనం చెప్పుకోవచ్చును గనుక~ ఉండవలసిన చోట జ ని పెట్టినట్లు ఋజువు అవుతుంది. హల్లెలూయలో **"య"** అనగా **ప్రభువు** అని ఈ క్రింది రిఫరెన్సులు ఋజువు చేస్తున్నాయి.

**యెషయా 12:2**లో For YAH, the LORD, is my strength and my song;
**యెషయా 26:4**లో Trust in the LORD forever, for in YAH, the LORD is everlasting Strength.
**యెషయా 38:11**లో I said "I shall not see YAH, the LORD in the land of the living;"

వీటినిబట్టి ఆయన సంక్షిప్త నామం YAH **"య"** అని మనం తెల్సుకున్నాం.

నీ పేరు నాకు పెట్టబడెనని యిర్మియా అంటున్నాడు. యిర్మియా 15:16.

నీ పేరు పెట్టబడిన యీ పట్టణమును దృష్టించి చూడుము అని దానియేలు **య**రూషలేమునుగూర్చి అంటున్నాడు. దానియేలు 9:18 యిర్మి**యా**లో ఆయన పేరేది? **య**రూషలేంలో ఆయన పేరేది? అంటే YAH **"య"** అని చాలా సింపుల్‌గా గుర్తించగలం. ఆయన ప్రవక్తలకు, ఆయన భక్తులకు ఆయన నామం ఉంది. **య**హోషువ, **య**జ్రా, **య**స్తేరు, **య**షయ, యిర్మి**య**, **య**హజ్కేలు, **య**వేలు, జఫన్**య**, జకర్**య**, హగ్గ**య**, ఏల్**య**, ఓబద్**య**, హనన్**య**, అననీ**య**, హల్లెలూ**య** మొ॥నవి.

బైబిలు కాలేజీలో చదివి వచ్చిన ఎవరిని అడిగినా ఏల్, ఎలోహీం అంటే సర్వశక్తిమంతుడైన సృష్టికర్త అని చెపుతారు. హెబ్రీ నుండి డైరెక్ట్‌గా ట్రాన్స్‌లేట్ చేసిన ఇంగ్లిష్ బైబిలులో ఆదికాండం 1:1 ఇలా ఉంది.
In the beginning ELOHIM created the heavens and the earth. Gen 1:1

**ఏల్, ఎలోహీం అనేవి హిబ్రూ పదాలు:** ఏల్, ఎలోహీం అని ఉండవలసిన చోట God, Lord, Adonai అని వాటిని పెట్టారు. ఇమ్మాను**ఏల్**, నతాని**ఏల్**, రఫా**ఏల్**, రగూ**ఏల్**, మిఖా**ఏల్**, కద్మి**ఏల్**, గాబ్రి**ఏల్**, ఇశ్రా**ఏల్**, ఇష్మా**ఏల్**, దాని**ఏల్**, యెహెజ్కి**ఏల్**, **ఏల్**య, **ఏల్**షా, **ఏల్**యజర్, మొ॥గు ఈ పేర్లలో ఏల్ కనిపిస్తుంది **ఏల్** అనగా సర్వశక్తిమంతుడు అని ఋజువు అవుతుంది. ఇమ్మాను**ఏల్** అను మాటకు దేవుడు మనకు తోడు అని అర్థం. ImmanuEL means GOD with us. EL = GOD, LORD, YAHWEH

ఇశ్రాయేలు దేశపు విమానాలమీద EL, EL అనే పదం వ్రాయబడి ఉంటుంది. కీర్తనలు 68:4 By his name YAH, యెషయా 12:4 For YAH, the LORD, యెషయా 26:4 for is YAH, the LORD, యెషయా 38:11 I shall not see YAH, the lord **ప్రభువు** అని పెద్ద అక్షరాలు వాడిన ఆయన పేరు YAH అని చెపుతుంది. **"య"** అనునది ఆయన సంక్షిప్త నామము. YHWH అనే టెట్రాగమేషన్ ఉంది. పీటర్ గలెటిన్ అనే వ్యక్తి తప్పుగా యెహోవా (YeHoWaH) అని వాడినట్లే, నేడు కొంతమంది యహవ అని, యావ అని, యహ్‌వహ్ అని, య:వ: అని, తప్పుగా పలుకుతున్నారు. మరనాత రివైవల్ క్రూసేడ్ వారు మొదట్లో యావ అని వ్రాసారు గాని తర్వాత వారి తప్పును సవరించుకొని **యావె** అని వ్రాస్తున్నారు.

YAHWEH యావె అనేది కరెక్టు. క్యాథలిక్ బైబిల్లో యావె అని వ్రాసారు. డిక్షనరీలు, పురావస్తు శాస్త్రం **"యావె"** కరక్టు అని అంగీకరిస్తున్నాయి. యావె యొక్క సంక్షిప్తనామమే **య**. **షువ** అంటే రక్షకుడు. **య యే రక్షకుడుగా వచ్చాడు గనుక ఆయన పేరు యషువ అయ్యింది**. యేసు కాదు. కేథలిక్స్ పాటల పుస్తకంలో చూస్తే ఏసువా అని ఉంటుంది. అది ఏసువా కాదు యషువ. "జేసువా నా రక్షకా" అని పాడతారు "యషువ, నా రక్షకా" అనేది వాస్తవం. యిక మెస్సీయనే క్రీస్తు అన్నారు. క్రీస్తు అంటే అభిషిక్తుడు అని తర్జుమాదారులు తప్పు పట్టించిన సంగతి తెలిసిందే. **మెస్సీయ అంటేనే అభిషిక్తుడు** అని అర్థం అని దానియేలు 9:25, ఋజువు పరుస్తుంది. గనుక మత్తయి 1:1, 16:16, మార్కు 1:1, 8:29, లూకా 2:11, యోహాను 1:20,42 అ॥కార్య 2:31, 4:33, రోమా 1:1, ఎఫెసీ 1:1, ఫిలిప్పీ 1:1, కొలస్సీ 1:1, 2తిమోతి 1:1, యాకోబు 1:1, 1పేతురు 1:1, 2పేతురు 1:1, 1యోహాను 1:3, యూదా 1:1, ప్రకటన 1:1 ఈ వాక్యాలలో చూపబడిన క్రీస్తు అభిషిక్తుడు అనేది తర్జుమాదారులు కలిపి చెరిపిన పొరపాటు. మెస్సీయ అంటేనే అభిషిక్తుడు గాని క్రీస్తు కాదు. - **క్రీస్తనబడిన** మెస్సీయ యోహాను 4:25 చూసారా మెస్సీయకు క్రీస్తును ఎలా కలిపారో? పాఠకులు ఇది గ్రహిస్తే చాలు.

దుర్మార్గంతో రెచ్చిపోతూ మెస్సీయ సమాజసభ్యులను హింసిస్తున్న సౌలుతో మెస్సీయ ఏ భాషలో మాట్లాడాడో చూద్దాం. "సౌలా, సౌలా, నన్నెందుకు హింసించుచున్నావు? మునికోలలకు ఎదురు తన్నుట నీకు కష్టమని **హెబ్రీ భాషలో** ఒక స్వరం నాతో పలుకుట వింటిని." అ॥కార్య 26:14

హెబ్రీ భాషలో ఆయన యషువను అని అనగలడే గాని యేసును అని తెలుగులో గాని, జీసస్‌ను అని ఇంగ్లిష్‌లో గాని, ఈసామస్సిను అని హిందీలో గాని అనలేదు అని మనం గ్రహించవలసి ఉంది. ఆయన హెబ్రీయుల ఎలోహీం. ఆయన **యావె**గా ప్రత్యక్షమయ్యేవాడు నిర్గమ 3:18, హెబ్రీ భాష మొట్టమొదటి భాష. ఆది 11:1, సౌలు మొ॥గు భక్తులంతా హెబ్రీభాషలోనే మాట్లాడారు అ॥కార్య 21:40, 22:2

యషువ మెస్సీయ నామం మొట్టమొదటిగా మొదటి శతాబ్దంలో ఇండియా దేశం తీసుకువచ్చింది మెస్సీయ శిష్యుడైన తోమా మాత్రమే. దక్షిణ ఇండియాలో యూదులు ఎప్పటినుండో ఉన్నారు. వారందరూ హెబ్రీభాష తెలిసినవారే. వారి సమాజమందిరాలు కూడా కేరళ, మద్రాస్, గోవా, బొంబాయి, ఉత్తరప్రదేశ్‌లలో ఉన్నాయి. యషువ మెస్సీయ శిష్యులు శేషంగా తరతరాల్లోనూ ఉన్నారు. యావె సమాజమందిరాలు 100 సం॥ల పూర్వం నుండి ఆంధ్రాలో కూడా ఉన్నాయి. అనేకమైన విదేశీ పత్రికలు ఇండియాలో తిరుగుతూనే ఉన్నాయి. చాలామంది మిషనెరీలు ఈ నామాన్ని ప్రచురిస్తూ ఇండియా వస్తూ, వెళ్తూ ఉన్నారు. గనుక ఇదేదో క్రొత్తబోధని, లేక అబద్ధబోధని ఆలోచించవలసిన పనిలేదు. లేక ఇది ఈ తరములో ఎవరికో ఒకరికి గాని లేక ఏదో ఒక ప్రదేశం నుండి గాని బయలుపరచబడిన సత్యము మాత్రము కాదు. ఇది మొదటి శతాబ్దంలో మెస్సీయ శిష్యుడైన తోమా ఇండియావారికి చేసిన బోధ. గనుక యషువ మెస్సీయ నామం అపోస్తలులు బోధయై యున్నది.

## ఆమెన్ అంటే అమ్మోను దేవతా?

సాతాను ఆత్మ ఎక్కడ పనిచేస్తూ ఉంటుందో అక్కడ కలవరం అనేది సహజం. కలవరం అనగా ఏది నిజమో ఏది అబద్ధమో తెలుసుకోలేని స్థితి. అయితే విశ్వసించువాడు కలవరపడడు అని లేఖనం చెప్తుంది. (యెషయా 28:16)

పరమతండ్రి చెప్పిన మాటకు ఒకటి కలపకూడదు ఒకటి తీసివేయకూడదు అని బైబిలు ఖండితముగా బోధిస్తుంది. (ద్వితీ 4:2, 12:32, సామె 30:5,6, ప్రకటన 22:18,19) అలాంటప్పుడు విశ్వాసులు బోధకులు చెప్పిన ప్రతీదానిని లేఖనములలో అలా ఉన్నదో లేదో పరిశీలన చేయవలసినవారై యున్నారు (అ॥కార్య 17:11). అది విశ్వాసులు చేయడం లేదు గనుక ఇలా కలవరములో జీవించుచున్నారు.

మేము ఆమెన్ అనే పదము ఉపయోగిస్తాము. అది చూసి కొంతమంది పరిశుద్ధనామములుచ్చరించే సోదరులు కలవరపడుతున్నారు. అమ్మో! మలికిపురం సమాజంవారు ఆమెన్ అంటున్నారు ఆమెన్ అంటే అమ్మోను దేవతగదా! అని వెఱ్ఱి ఆశ్చర్యము వ్యక్తపరుస్తున్నారు.

ధర్మశాస్త్రోపదేశకులుగా అనుభవం సంపాదించినవారు సహితం, మేమేదో తప్పు చేస్తున్నట్లు వాక్యానికి వ్యతిరేకంగా నడుస్తున్నట్లు మా వెనుక సణుగుకుంటున్నారు. గనుక మా తాత్పర్యము మీకు వివరించుచున్నాము. హెబ్రీలో ఆమెన్ అనగా అలాగు జరుగునుగాక! అని అర్థం. అది పరమతండ్రియైన యావె చెప్పమనిన మాట. చదవండి: ద్వితీ 27:14-26., 1.రాజులు 1:36., 1.దిన 16:36, నెహెమ్యా 5:13, కీర్తనలు 41:13, 72:19, 89:52, 106:48, యిర్మియా 11:5, 28:6

ఈ క్రింది పరిశుద్ధనామములు గల బైబిళ్ళలో ఆమెన్ అనే పదం "అలాగు జరుగును గాక" అను అర్థమిచ్చురీతిలో వ్రాయబడినట్లు ఋజువు చేయుచున్నవి. గనుక ఉన్నదానిని తీసివేసి, లేనిపోని మాటలు పలుకుతూ తప్పుడు సిద్ధాంతములు సృష్టించుకోవద్దని మనవి చేయుచున్నాము. విశ్వాసులైన మీరు మీ బోధకులను ఏ బైబిళ్ళలో ఆమెన్ అని అనకూడదని వ్రాసిఉన్నదో చూపించమని అడగండి. మేమైతే ఈ క్రింది పరిశుద్ధనామములు గల బైబిళ్లనుబట్టి ఆమెన్ అనే పదమును అనగా అలాగు జరుగును గాక అని అంటున్నాము. గనుక ఆమెన్ అనే పదము తప్పు కాదు లేక అమ్మోను దేవత అంతకన్నా కాదు. ఎదుటివారిని తప్పుఅనే ముందు మీరు నమ్మినది సత్యమైయుండాలి. మీరు నమ్మిన సత్యమును లేఖనముల ద్వారా ఋజువుపర్చగలిగినవారై ఉండాలి. ఇదిగో మేము నమ్మిన "ఆమెన్" (అలాగు జరుగును గాక) అను మాట ఈ క్రింది బైబిళ్ళ ద్వారా ఋజువు అవుతుంది.

1. హెబ్రీ రూట్స్ వెర్షన్ బైబిల్ .....................ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
2. ది స్క్రిప్చర్స్ బైబిల్ .............................................ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
3. ది ఇంటర్‌లైనియర్ హెబ్రీ గ్రీకు ఇంగ్లిష్ బైబిల్ .......ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
4. ది జెరుషలేం బైబిల్ .............................................ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
5. ది వర్డ్ ఆఫ్ యావె బైబిల్ ....................................ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
6. ది సెక్రిడ్ స్క్రిప్చర్స్ బైబిల్ ...................................ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
7. రెస్టోరేషన్ స్క్రిప్చర్స్ బైబిల్ ...................................ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
8. కంప్లీట్ జ్యూయిష్ బైబిల్ .......................................ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
9. ది ఫైవ్ బుక్స్ ఆఫ్ మోజెస్ బైబిల్ ............................ఆమెన్ అనే పదమును ఉపయోగిస్తున్నది
10. సెప్టుజెంట్ బైబిల్ ......................."సో బి ఇట్" (So Be It) అనే పదమును ఉపయోగిస్తున్నది
11. ది బుక్ ఆఫ్ యావె ...................................."సో బి ఇట్" అనే పదమును ఉపయోగిస్తున్నది
12. ROSN బైబిల్ ............................................."సో బి ఇట్" అనే పదమును ఉపయోగిస్తుంది

**"సో బి ఇట్" (So Be It) అనే ఇంగ్లిష్ పదం హెబ్రీలో ఆమెన్ అని పిలవబడినది.**

**యావె మీకు దొరుకు కాలమందే మీరు ఆయనను వెదకుడి.**

"నా ప్రియునికి నేను తలుపు తీయునంతలోఅతడు వెళ్ళిపోయెను అతనిమాట వినుటతోనే నా ప్రాణము సొమ్మసిల్లెను నేనతని వెదకిననుఅతడు కనబడకపోయెను నేను పిలిచినను అతడు పలుకలేదు. పట్టణములో తిరుగు కావలివారు నా కెదురుపడి నన్ను కొట్టి గాయపరచిరి ప్రాకారముమీది కావలివారు నా పైన వస్త్రమును దొంగిలించిరి."

**-పరమగీతము 5:6,7**

# యూదుల-క్రైస్తవుల మతశాఖలతో సంబంధంలేని మెస్సీయ సమాజము

మతశాఖలు రోమన్ కథోలిక్ సంఘంద్వారా వచ్చినవి అని క్రైస్తవులు అంటారు. పేతురు మొదటి పోపు అని క్యాథలిక్స్ అంటారు. క్యాథలిక్స్‌కి ముందు యషువమెస్సీయ, అపోస్తలులు, ఉన్నారు. వారికి ముందు యూదులు ఉన్నారు. యూదులు మెస్సీయ వస్తాడని ఎదురు చూస్తున్నారు ఎందుకంటే వచ్చిన యషువ మెస్సీయ కాడని యూదుల బోధ. ఇది 2000 సం॥ కిందట జరిగిన చరిత్ర. గనుక అప్పటినుండి ఇప్పటివరకూ యూదులకు మెస్సీయను గూర్చి సరియైన అవగాహన లేదు. అందుకే ముందుగా తోరాను (ధర్మశాస్త్రం) గూర్చిన ఔట్‌లైన్స్ చూడాలి. దాని టైమ్‌లైన్ అవగాహన చేసుకోవాలి. తద్వారా దానిని చరిత్రలో పోల్చిచూసి సత్యమును గ్రహించాలి.

మోషే ద్వారా తోరా (ధర్మశాస్త్రం) వచ్చింది. మోషే ఎప్పటివాడు? అంటే మెస్సీయకు పూర్వము 1526-1406. అప్పటికీ 6 లక్షల కాల్బలమైన ఇశ్రాయేలీయులకు కేవలం ఆదికాండం, నిర్గమకాండం, లేవీయకాండం, సంఖ్యాకాండం, ద్వితీయోపదేశకాండం మాత్రమే తెలుసు. ఇతర పుస్తకాలు లేవు.

సాధారణముగా చెప్పబడు పితరుల కాలమానం

మెస్సీయ పూర్వం 4114 - 3184 ఆదాము
మెస్సీయ పూర్వం 3058 - 2108 నోవాహు
మెస్సీయ పూర్వం 2357 - 2118 బాబెల్ గోపురం
మెస్సీయ పూర్వం 2161 - 1991 అబ్రహాం
మెస్సీయ పూర్వం 1876 - 1446 ఐగుప్తులో ఇశ్రాయేల్
మెస్సీయ పూర్వం 1526 - 1406 మోషే ద్వారా ధర్మశాస్త్రం
మెస్సీయ పూర్వం 1446 - 1406 ఇశ్రాయేలీయుల అరణ్యప్రయాణం
మెస్సీయ పూర్వం 1390 - 1095 న్యాయాధిపతుల కాలం
మెస్సీయ పూర్వం 1095 - 0975 ఇశ్రాయేల్ రాజ్యం
మెస్సీయ పూర్వం 0975 - విడిపోయిన రాజ్యాలు (యూదా - ఇశ్రాయేల్)
మెస్సీయ పూర్వం 0457 - యెరుషలేమును తిరిగి కట్టించవలెనని ఆజ్ఞ
మెస్సీయ కాలం 0004 - AD 31 70 వారములు: $3^{1/2}$ మెస్సీయ సువార్త (దాని 9: 24-26)
మెస్సీయ అనంతరం 0031- AD 34 $3^{1/2}$ సం॥లు యూదులకు అపోస్తలుల సువార్త

ఇశ్రాయేలీయులు అరణ్యంలో తిరిగిన 40 సం॥ములు. కానానును చేరిన కాలము, తర్వాత న్యాయాధిపతులు, రాజులు, ఇశ్రాయేలీయులను ఏలారు. ఇలా చూసుకుంటూ వస్తే యూదులకు 39 పుస్తకాలు ఒక్కసారే తెలియవు. 39 పుస్తకాల చరిత్ర చూస్తే 5 పుస్తకాలకాలంలోనే చాలా మంది యూదులు చనిపోయారు. మోషేకు పూర్వం బ్రతికి ఉన్నవారికి అసలు ( ధర్మశాస్త్రము అంటే 39 పుస్తకాలు ) తెలుసా? ఆలోచించండి. వాళ్ళని పరమతండ్రియైన యావె ఎలా నడిపించాడు? మోషే తరువాత వారికి కొన్ని పుస్తకాలు తెలుసు. తరువాత వారికి మరికొన్ని తెలుసు. ఇలా 39 పుస్తకాలు ఒకే గ్రంథంగా ఏ సమయంలో సమకూర్చబడినవో వాటి చరిత్ర తెలుసుకొనవలసి ఉంది.

1. భూమ్యాకాశములను సృజించినది ఎవరు?..........................................ఆది 1:1
2. పగలు- రాత్రి అని పేరు పెట్టింది ఎవరు?..........................................ఆది 1:5
3. ఆకాశమని పేరు పెట్టింది ఎవరు?..........................................ఆది 1:8
4. భూమి అని పేరు పెట్టింది ఎవరు?..........................................ఆది 1:10
5. జలరాశికి సముద్రమని పేరు పెట్టింది ఎవరు?..........................................ఆది 1:10
6. మంచిదని చూచింది ఎవరు?..........................................ఆది 1:12
7. విశ్రమించింది ఎవరు?..........................................ఆది 2:3
8. నరుని తయారుచేసిందెవరు?..........................................ఆది 2:7,8
9. నరునికి సాటియైన సహాయము తయారుచేసింది ఎవరు?.......................ఆది 2:18-23
10. ఈ పండు తినిన దినమున నిశ్చయముగా చచ్చెదవని చెప్పిందెవరు? ........ఆది 2:17
11. చల్లపూట ఆదాము-అవ్వల దగ్గరకు వచ్చినది ఎవరు?..........................ఆది 3:8
12. ఆదామును, అవ్వను, సర్పమును శపించినదెవరు?..........................ఆది 3:11
13. మనలో ఒకని వంటివాడాయెను అనినది ఎవరు?..........................ఆది 3:22
14. హెబెలు అర్పణ అంగీకరించినది ఎవరు?..........................................ఆది 4:4
15. కయీను అర్పణను తిరస్కరించినదెవరు?..........................................ఆది 4:5
16. నా ఆత్మ నరులతో ఎల్లప్పుడు వాదించదు అనినది ఎవరు?.....................ఆది 6:3
17. నరులు కట్టిన గోపురమును చూడవచ్చినది ఎవరు?..............................ఆది 11
18. ఆకాశమునుండి అనేకమైనసార్లు దిగివచ్చినది ఎవరు?.......................(39 పుస్తకాలు)

ఇలా 39 పుస్తకాలలో **ఎవరీ వ్యక్తి** అని అడిగితే యూదులు **యావె** ఒక్కడే అని చెప్పాలి, చెప్తారు కూడా:

ఇదే విషయాన్ని క్రైస్తవులను అడిగితే కొందరు ముగ్గురు వ్యక్తిత్వాలు కలిగిన ఒక్కడే అంటారు మరికొందరు యషువమెస్సీయ / యేసుక్రీస్తు అంటారు. క్రైస్తవుల విషయం ప్రక్కన పెట్టి యూదుల వాదమునే చూద్దాం! యూదుల ప్రకారం ఒక్కడే అయ్యినప్పుడు ఆ ఒక్కడే మొదటి నుండీ ఇన్ని పనులు చేసుకుంటూవస్తున్నప్పుడు

- అబ్రహాముకు మెల్కిసెదెకుగా కనిపించింది ఎవరు?......................ఆది 14:18
- అబ్రహాము వద్ద భోజనం చేసింది ఎవరు?....................................ఆది 18:1-33
- బాబెలు గోపురము వద్ద భాషలు తారుమారు చేసిందెవరు?............ఆది 11:1-9
- యాకోబుతో రాత్రంతా పెనుగులాడింది ఎవరు?........................ఆది 32:24-28

ఇవన్నీ ఆత్మరూపిగానే చేస్తున్నాడా? లేక శరీరం ధరించి చేస్తున్నాడా? అనేది ఆలోచించదగిన విషయం. ఇంత మంది పితరులతో స్వయంగా తానే కార్యములు చేయుచూ, చేయించుకుంటూ వస్తున్న యావె, యెషయా 9:6 ప్రకారం కుమారుడుగా ఎందుకు రాడు?

మెస్సీయకు సంబంధించిన ప్రవచనాలుగా సంఖ్యా 24:17-19 చూపిస్తే : సంఖ్యాకాండం ఎప్పుడు వ్రాయబడింది? మెస్సీయ పూర్వము 1400 కాలము నాటిది. నేటికి ఎంతకాలం అయ్యింది? 1400+2009=3609 సం॥లు. మరి 3609 సం॥లు వరకు మెస్సీయ రాలేదా? లేక వచ్చిన మెస్సీయను యూదులు తిరస్కరించలేదా?

మెస్సీయను గూర్చిన అవగాహన యూదులకు అసలు తెలియదు. 27 పుస్తకాలలో గల యోహాను సువార్త చదవండి. యూదుల అస్థిరమైన విశ్వాసం కనిపిస్తుంది. ఈయన మెస్సీయ అని కొంతమంది అంటుంటే, ఈయన మెస్సీయ కాడా? అని మరికొంతమంది, ఇంకొంత మంది మెస్సీయ వచ్చినపుడు ఈయన చేసేవాటికన్నా ఎక్కువ చేస్తాడా? అన్నట్లు కనిపిస్తుంది. మెస్సీయ పుట్టిన వెంటనే యూదులలో కలవరం రేగింది. సెప్టుజెంట్ అంటే 39 పుస్తకాలు గ్రీకులోకి వ్రాయబడినది. ఇది గ్రీకు చదివే యూదులకొరకు 70 మంది హెబ్రీ పండితులు హెబ్రీ నుండి గ్రీకులోనికి తర్జుమా చేయబడిన 39 పుస్తకాలు గల గ్రంథం.

మెస్సీయ సమయానికి **70 వారాల** లెక్క పూర్తి అవ్వుతుంది. ఈ ప్రవచనం యూదులకు అర్థం కాక ఎవడో కోరేషుకి సంబంధించినది అంటారు. లేఖనములు ఎరుగని యూదుల అబద్ధముల వలన అనేకమంది రెండువేల సం॥ల నుండి నాశనమునకు నడిపించబడుచున్నారు. ప్రతి తరములోను ఈ దుర్బోధకులున్నారు.

మెస్సీయ పూర్వము 457 నుండి AD 31 కి 70 వారముల లెక్క పూర్తి అవుతుంది. మిగిలిన $3^{1/2}$ సం॥లు అపోస్తలులు యూదులకు సువార్తచేసిన కాలమునకు గుర్తుగా ఉంది. ఎప్పుడైతే యూదులు సువార్తను నిరాకరించారో అది అన్యజనుల యొద్దకు పంపబడినది (అ॥కార్య 13:46-48). గనుక ఇప్పుడు యూదుడని, గ్రీసుదేశస్థుడని, ఎవరనీ లేదు. పరమతండ్రిదృష్టిలో అందరూ సమానమే. అన్యులు సహితం ఇశ్రాయేలువారితో సహపౌరులైయున్నారు. 2000 సం॥ నుండి మాత్రమే కాదు 4000 సం॥లు నుండీ మెస్సీయ వస్తాడనే ఎదురుచూస్తున్నారు, చస్తున్నారు గాని వచ్చిన మెస్సీయను నమ్మలేకపోయారు. వాళ్ళ ఉద్దేశ్యం ప్రకారం మెస్సీయ వచ్చి శరీరరీతిగా ఇశ్రాయేలు రాజ్యం చేయాలని, మెస్సీయ వచ్చిన సమయానికి యూదులలో అనేక తెగలు, శాఖలు ఉన్నాయి. వాటి మధ్య ఆయన చేయవలసిన పనులు చేసాడు. లేఖనాల నుండి దుష్టాంతరపరచిచెప్పి, చూపించినా నమ్మని మూర్ఖులు యూదులు. మెడవంచని జనాంగం; అలాంటి మూర్ఖత్వపు జనాంగం నుండి సౌలు మార్పు చెంది యషువను మెస్సీయగా అంగీకరించాడు.

గనుక మెస్సీయ సమాజము అనునది ఇటు యూదుల తెగలకు గాని అటు క్రైస్తవుల మతశాఖలకు గాని సంబంధించిన సిద్ధాంతములు కలిగినది కాదు. ఎవరి ఇష్టానికి వారిని పరమతండ్రి వదిలేసాడు. ఎవరైనా మన విశ్వాసమును సవాల్ చేయుచున్నప్పుడు మాత్రం మనం మాట్లాడవలసిన అవసరత ఉంది. యూదులతో మాట్లాడేటప్పుడు ఆదాము నుండి మలాఖీ గ్రంథం వరకూ గల టైమ్‌లైన్ అడగండి. 39 పుస్తకాలు ఏ ఏ సమయాలలో ఎక్కడెక్కడ ఎవరెవరు వ్రాసారో వాటి కాలమానమేమిటో అడగండి. అలా కాలమానం ఇవ్వని వాళ్ళతో మాట్లాడటం అనవసరం. తీతు 1:13,14 చదివి మీ విశ్వాసము నుండి తొలగిపోకుండా చూసుకోండి. 1తిమోతి 1:3-8 కూడా చదివి యూదుల మాయ బోధలలో పడిపోకుండా చూసుకోండి. 1థెస్స 2:14-16 కూడా చూడండి.

లేఖనములు అంటే ఆదికాండం నుండి మలాఖీ వరకే అనుట బైబిలు సరిగా అర్థం కానివాడు చెప్పేమాట. అపోస్తలులు+మెస్సీయ కాలంలో 39 పుస్తకాలే ఉన్నాయి గనుక తరచుగా వారు లేఖనములు అంటూ ఉండేవారు. సరే, లేఖనములు తిరగేసే యూదులకు యషువ మెస్సీయ+అపోస్తలులు ఏమి బోధించారు? మెస్సీయను గూర్చి బోధించారు. ఏవి లేఖనములో తెలుసుకోవడం కాదు, లేఖనములలో ఏమి ఉన్నవో అవి తెలుసుకొనుట ముఖ్యం. పాపం ఈ సత్యము అర్థంకాని లేఖనములు ఎరుగని యూదులు లేఖనములను తెగ తిరగవేస్తూ ఉండేవారు. అందుకే యషువ యోహాను 5:39లో లేఖనములలో నిత్యజీవముందనుకొని పరిశోధించు యూదులను ఖండించాడు. మోషే వ్రాసిన లేఖనములే ఎరుగని యూదులు యషువను గూర్చి ఏమి బోధించగలరు?

అపోస్తలులు లేఖనములలో నుండి యషువ మెస్సీయ అని బోధించారు (అ॥కార్య 9:20-22, 8:30-40, 13:43, 16:13+30,31, 17:3-5,12, 18:4,8,24-28.,) నేడు మనమధ్య ఉన్న అబద్ధపు యూదులు అపోస్తలుల మాదిరి నెరుగకుండా, లేఖనములను వాళ్ళ స్వకీయ నాశనమునకు అపార్థముచేయుచూ (2పేతురు 3:16) యషువ మెస్సీయ కాడని బోధిస్తున్నారు. గనుక ఇట్టి నీతివిరోధుల తప్పుడు బోధనుండి మనము జాగ్రత్త వహించవలసినవారమైయున్నాము. పైగా వారి తప్పుడు బోధను ఖండించవలసిఉంది.

అసలు మెస్సీయకు సంబంధించిన ప్రవచనములెన్ని ఉన్నవో ఎరుగని ఈ తప్పుడు యూదులు 39 పుస్తకాలలోనుండి ఎరిగిన సత్యమేమిటి? ఆదికాండం నుండి మలాఖీ వరకూ మెస్సీయకు సంబంధించిన ప్రవచనములెన్ని ఉన్నవో లిస్ట్ ఇవ్వమని అడగండి. అప్పుడు వీళ్ళ రంగు బయటపడుతుంది. క్రమమైన పద్ధతిలో లేఖనములను పరిశీలించువారు ఎవరైననూ యషువను మెస్సీయ కాడని చెప్పలేరు. అందుకే, కొన్ని లేఖనములు పరిశీలించుట కాదు. అన్ని లేఖనములు పరిశీలించాలి 2తిమోతి 3:16,17., లేఖనములలోనుండి యషువను మెస్సీయగా చూపించలేనివారు లేక యషువను మెస్సీయగా అంగీకరించనివారు (2తిమోతి 3:14-15) మెస్సీయ విరోధులే.

లేఖనములు సరిగా ఎరుగని యూదులు అసూయపరులు. యషువతో వాదానికి వచ్చిన ప్రతీసారి వారి ముఖం మాడ్చుకునేవారు. యషువ వాళ్ళ ప్రశ్నలకి సరియైన సమాధానం చెప్పేవాడు. కాని మెస్సీయ ప్రశ్నలకు వారు సమాధానం చెప్పలేకపోయేవారు. సువార్తలలో చదవండి మీకే తెలుస్తుంది. ప్రజలు యషువను మెస్సీయగా అంగీకరించి ఆయనను వెంబడిస్తుంటే ఈ అసూయపరులైన యూదులు తట్టుకోలేకపోయేవారు. ఎంతసేపూ గుంటనక్కల్లాంటి ఆలోచనలు కలిగి జీవిస్తూ ఉండేవారు. చూడండి లూకా 13:10-17. మెస్సీయ వద్దకు ప్రజలను వెళ్ళనిచ్చెడివారు కారు. ఆయన మాటలు వినకుండా చూడాలని చూసెడివారు యోహాను 7:45-50. ఎవరైనా ఆయన మాటలు వింటున్నా లేక ఆయనను వెంబడిస్తున్నా తట్టుకోలేకపోయేవారు చదవండి యోహాను 12:9,10,11. రకరకాల ప్లేనులు వేసుకొని ఫెయిల్ అవ్వుతూ ఉండేవారు యోహాను 12:19, ఎవరైనా మెస్సీయను నమ్మితే వాళ్ళను వెలివేసేవారు యోహాను 12:42. మెస్సీయ మాటలకు వారు సణుగుకునేవారు యోహాను 6:41. అపహాస్యం చేసేవారు సిగ్గుపడేవారు. వాదానికి వెళ్ళేవారు నోరుమూసుకునేవారు. ఇలా ప్రతీవిషయంలోను మెస్సీయ ద్వారా వాళ్ళకు ఎదురుదెబ్బలు తగులుతూ ఉండేవి. రాజకీయములు కుట్రలు మొ॥నవి చేస్తూ ఉండేవారు.

ఇదే పరిస్థితి అపోస్తలులు సువార్త చేసినపుడు చేసారు. వీళ్ళని చూసే రోమన్లు వాళ్ళనాటకాలు వీళ్ళు నేర్చుకున్నారు. అందుకే నాయకులనే ప్రతీవాళ్ళు ఎదుటి వారి మాటలను వినవద్దంటారు. ఎదుటివారి బోధను వినరు. వాళ్ళ విశ్వాసులను వారి బందీలుగా చేసుకుంటారు. అందుకే ఎదుటి వారి పత్రికలను చదవనివ్వరు. ఎదుటివారికి ఎవరికీ కానుకలు యివ్వనివ్వరు. ఎదుటివారిని ప్రేమించనివ్వరు. అన్నీ వాళ్ళకే సొంతం కావాలని ఆశిస్తారు. ఇవే మతశాఖల బోధకులు బుద్ధులు. అపోస్తలుడైన సౌలు బోధిస్తుంటే లేఖనములు పరిశీలించినవారు నమ్ముతుంటే మతశాఖ యూదులు చెప్పిన ప్రతీదానికి అడ్డం చెప్పెడివారు అ॥కార్య 13:44,45. వాక్యాన్ని విననివ్వరు, అలాగని వారు చెప్పలేరు. వారి మతశాఖల కోసం అల్లర్లు చేస్తూ ఉండేవారు. సౌలు ఎక్కడ బోధచేస్తుంటే అక్కడికి వెళ్ళి అల్లర్లు చేసారు. అంతగొప్ప నీతిహీనమైన అసూయపరులు లేఖనములెరుగని యూదులు. వీళ్ళ లక్షణాలు కొన్ని లేఖనములనుండి చూద్దామా!

1. కల్పనాకథలు చెపుతూ సత్యమునుండి తప్పిస్తారు..........................................తీతు 1:13,14
2. అవిధేయులు, వదరబోతులు, మోసపుచ్చువారు..........................................తీతు 1:10,11
3. కుటుంబములను దుర్లాభముకొరకు పాడుచేయువారు..........................................తీతు 1:11
4. ధర్మశాస్త్రోపదేశకులవలె ఉంటూ నిష్ప్రయోజనమైన ముచ్చటలకు తిరిగినవారు..........1తిమోతి 1:3-8
5. కల్పనాకథలు, మితములేని వంశావళుల చెపుతారు..........................................1తిమోతి 1:3-8
6. మనస్సాక్షిని త్రోసివేసుకొని విశ్వాసభ్రష్టులయినవారు..........................................1తిమోతి 1:18-20
7. తర్కాలకు, వాదములకు సిద్ధపడువారు, గర్విష్టులు..........................................1తిమోతి 6:3-5
8. వినువారిని చెరిపే వాదములు కలిగినవారు..........................................2తిమోతి 2:14
9. పునరుత్థానమును నమ్మని, కొరుకుపుండు మాటలు కలిగినవారు..............................2తిమోతి 2:17-19
10. మెస్సీయను అంగీకరించని మెస్సీయ విరోధి ఆత్మ కలిగినవారు..............................1యోహాను 2:22,23
11. సున్నతి పొందాలంటూ దొంగబోధలు చేయువారు ..........................................అ॥కార్య 15:1, గలతీ 6:12
12. శ్రమలు కలుగజేయువారు..........................................1థెస్స 2:14
13. పాపములను సంపూర్తిచేయువారు
    ప్రవక్తలను చంపినవారు
    మెస్సీయను మ్రానుకెక్కించినవారు
    అపోస్తలులను హింసించినవారు
    యావెకు ఇష్టులు కానివారు.
    అన్యజనులతో మాట్లాడకుండా అడ్డుకొనువారు
    మనుష్యులందరికీ ఇష్టులుకానివారు..........................................1థెస్స 2:14
14. కుయుక్తి జ్ఞానం కలిగినవారు..........................................1కొరింథీ 3:20
15. సువార్తకు ఆటంకపరులు..........................................1కొరింథీ 1:24
16. జ్ఞానానుసారమైన ఆసక్తి కలిగినవారు కారు..........................................రోమా 10:2
17. స్వనీతిపరులు ..........................................రోమా 10:3
18. కఠినపర్చబడినవారు..........................................అ॥కార్య 19:9
19. మత్సరము కలిగినవారు
    పనిపాటులేక తిరుగు అల్లరిగుంపులను కలిగియున్నవారు
    అల్లర్లు చేయువారు..........................................అ॥కార్య 17:5
20. సౌలు విశ్వాసులను బాధించినవారు..........................................అ॥కార్య 17:6,7

ఇంత చండాలమైన లేఖనములెరుగని యూదులను గూర్చి ఏమి వ్రాయమంటారు? మంచి యూదులు-చెడ్డయూదులు లిస్ట్ తయారుచేసాం. మాకు వ్రాయండి పంపిస్తాము. యూదుడైనా, ఇతియోప దేశస్తుడైనా, ఇండియావాడైనా ఎవడైనా మనుష్యుడే. తండ్రి ఆత్మలేని ఏ మనుష్యుడైనా ఒకటే: లేఖనములెరుగని యూదులకన్నా లేఖనములెరిగిన అన్యజనులమైన మనమే చాలా బెటర్. ఎలాగంటారా? మనం ఒక్కసారి విగ్రహారాధననుండి బయటకువస్తే మరళా మనం విగ్రహారాధన చెయ్యం. వాళ్ళు క్షణక్షణమూ చేస్తూనే వచ్చారు. మనం ఒక్కసారి ఖచ్చితమైన మారుమనస్సు పొందాక పాపాలకు దూరంగా ఉంటాం. వాళ్ళు అన్ని సమయాల్లోనూ పాపం చేస్తూనే వచ్చారు. ఏదో పైకి యూదులం, గొప్ప సమర్పణ కలిగినవారం అన్నారే గాని:అన్యజనులను చూస్తే సున్నతి పొందనివారంటూ హేళన చేసే వీరు సున్నతిలేని వాళ్ళతో వ్యభిచారం చేయలేదా? తోరాలో చదవండి. వ్యభిచారం దగ్గరకు వచ్చినా, ఎదుటివారి సొమ్ము దోచుకొనేటప్పుడు వీరికి నీతి-న్యాయములు, శుచి, శుభ్రత, అంటు ఎక్కడుంది? ఏమయ్యింది? గనుక ఈ చెత్త సాంప్రదాయపు డబాయింపు కబుర్లు క్రియల్లో లేనప్పుడు అట్టివారి గూర్చి గొప్ప చెప్పరాదు. గనుక లేఖనములెరుగని యూదులు లేఖనములెరిగిన అన్యజనులముందు తలదించవలసిందే. అయినా ఇది అన్యజనుల కాలం. అన్యజనుల రక్షణ లెక్క సంపూర్తి అవ్వువరకు లేఖనములెరుగని యూదులు అంధులుగా ఉండవలసినదే. అట్టి అంధుల బోధ అన్యజనాంగమునుండి మెస్సీయను నమ్మినవారు వినవలసినది లేదు.

| ఎడిటర్ నోట్: | |
|---|---|
| ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ.50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తిస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్నవారు మీ కానుకలను ఆన్‌లైన ద్వారా పంపించవచ్చును. | Isaac E. Kusuma,<br>Online A/C No. 10664134898<br>Bank Code 0885<br>SBI Narsapur W.G.Dt.,<br><br>Isaac E. Kusuma<br>Online A/C No. ABG 1023<br>Bank Code 0361<br>Andhra Bank,<br>Malikipuram. E.G.Dt., |

**SMS ద్వారా మీ ప్రార్థనా విజ్ఞాపనలను 98493 85038నకు SMS ద్వారా తెలియపరచండి. 500మంది ప్రార్థనా విజ్ఞాపనా వీరులు మన సమాజము తరపున మీ కొరకు ప్రార్థించుదురు.**

# యషువ మెస్సీయ కాదా? - 2 సీరియల్

యషువ ప్రవక్తే: అని దీపవృక్షం వారు జూలై 2008లో ప్రకటించారు. కాదు ప్రవక్తకన్నా గొప్పవాడు, మరియు మెస్సీయ అని మేము వాక్య ఋజువులతో చూపిస్తే దానికి సరియైన సమాధానం వాక్యం ద్వారా చెప్పలేక సహోదరుడు కుమార్ రాజా వారు దబాయిస్తూ వ్రాసిన లెటర్ పాఠకులైన మీరే చదవండి.

**from Kumar Raja** <shema_yahuda@yahoo.com>
hide details Dec 25 (4 days ago)
reply-to shema_yahuda@yahoo.com
**to "Bro. Isaac E. Kusuma"** <isaacekusuma@gmail.com>
date Dec 25, 2008 1:43 PM
subject Re: Yahshua is not simply a prophet greater than prophet and Messiah

if u say that yahshua is greater than prophet so then what?it does not mean that he is equal to Hashem(god)or not a savior and to be praised(reverend).if u say(ofcourse it doesnt belongs) that isaiah 7:14 belongs to yashua,is ther any word written in that verse to praise Messiah?then why ur praying Messiah?so stop doing pagan dietism.(praying to yahshua).please read exodus 20th chapter,our first commanment is **"IAM THE LORD UR GOD NONE OTHER THAN BE UR GOD"**.
no other god before me nor behind me.(isa 43:10). so start researching now.

అయితే ఏమిటి? ఆయన ఏమైనా సర్వశక్తిమంతుడా (దేవుడా?) లేక రక్షకుడా అని ఈయన గారి వాదము. అవును సర్వశక్తిమంతుడే, రక్షకుడే. కాదనడాన్కి ఈయన గార్కి వాక్యాధారమేది? తోరా (ధర్మశాస్త్రము) ప్రకారం దేవుడొక్కడే. పైన ఆకాశమందు గాని, క్రింద భూమిమీదగాని, భూమిక్రింద నీళ్ళలోగాని ఆయన (యావె) తప్ప ఎవరునూలేరు. ఉండరు. ఉండకూడదు. దేవుడొక్కడే అనే సంగతి దయ్యములకు కూడా తెలుసు (యాకోబు 2:19). యాకోబు పత్రిక అన్యదేశములయందు చెదిరియున్న పండ్రెండు గోత్రముల ఇశ్రాయేలువారికి వ్రాసాడు. అసలు క్రొత్తనిబంధన 27 పుస్తకములు యూదులకొరకే వ్రాయబడిన సంగతి మర్చిపోయి సహోదరుడు కుమార్ రాజా వారు మాట్లాడుచున్నారు.

క్రైస్తవులు కూడా దేవుడు ఒక్కడే అని నమ్ముతారు. త్రిత్వము అని వారు అంటున్నప్పటికీ, ముగ్గురూ ఒక్కటే అంటారు గాని ముగ్గురు వేరువేరు వ్యక్తులు/ అనరు.

ఉదా:- 1 × 1 × 1 = 1

1 + 1 + 1 = 3 కాదు. చూడండి 1 × 1 × 1 = 1 అన్నా, ఓన్లీ ఒన్ అన్నా ఒక్కటే.

తండ్రి ఒక దేవుడు, కుమారుడు ఒకదేవుడు, పరిశుద్ధాత్మ ఒకదేవుడు కాని ఈ ముగ్గురు ఒకటే అంటారు. తోరా (ధర్మశాస్త్రం) ప్రకారం ఒక్కడే అని ఋజువు చేయడాన్కి చాలా వాక్యాలు ఉన్నాయి. అసలు తోరా (ధర్మశాస్త్రం) ఒక్కడు అనే ఖండితంగా చెప్తుంది. ఆయన ఒక్కడే ఉన్నప్పుడు ఒక్కడిగానే అన్నిపనులు చేసుకోవాలి గనుకనే యెషయా 9:6 లో ఈ విషయం వివరించబడినది. ఆయనే అన్నీ అయ్యి చేయవలసివచ్చింది. శిశువు, కుమారుడు, రాజ్యభారము, ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన ఎలోహిం, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అన్నీ యషువ మెస్సీయ అయ్యిఉన్నాడు. దీనిని యూదులు గాని అన్యులు కాని కాదనడాన్కి సరిపోరు.

క్రైస్తవులెవరైనా యషువ కుమారుడు అంటే దేవుడికి కొడుకేంటి అని యూదులు అడుగుతారు. ఈ ప్రశ్నకి సరియైన సమాధానం చెప్పలేక మౌనమైపోతారు క్రైస్తవ బోధకులు. కాని, సామెతలు 30:4 చూస్తే ఆయన పేరేమో ఆయన కుమారుని పేరేమో నీకు తెలిసియున్నదా? అని ఉంది. కీర్తనలు 2:12లో కుమారుని ముద్దుపెట్టుకొనుడి: లేనియెడల ఆయన కోపించును అని ఉంది. కుమారుడంటే ఇశ్రాయేలీయులే అంటారు లేఖనములెరుగని యూదులు. అయితే యూదులు మెస్సీయకు సంబంధించిన ప్రవచనములుగా (348 ప్రవచనాలు) వాళ్ళ పుస్తకాలలో వ్రాసుకున్నారు అందులో ఆది 49:8,9 వచనాలలో "నా కుమారుడా" అని ఉంది. మెస్సీయ కుమారుడుగా పిలవబడలేదా? అలా కుమారుడిగా పిలవబడిన మెస్సీయయే యెషయా 9:6 ప్రకారం నిత్యుడగు తండ్రి కాడా? నిలదీసి యూదులను అడగండి. మాటాడితే 39 పుస్తకాలలో సంగతులు 27లో చూసుకోవాలి అంటున్న సహోదరులు అసలు 27 పుస్తకాలు ఎవరి కొరకు వ్రాసారో తెలుసా? అపోస్తలులు వాళ్ళకోసమే (యూదులకోసమే) వ్రాసారు.

అపోస్తలులందరూ లేఖనములు బాగుగా ఎరిగిన యూదులు. శాస్త్రులు, పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు లేఖనములెరుగని అంధులైన మార్గదర్శకులు. అందుకే యషువ మెస్సీయ వారిని:

1. వ్యభిచారులైన చెడ్డతరమువారని.......................................................మత్తయి 12:38
2. వారు గ్రుడ్డివారైయుండి గ్రుడ్డివారికి త్రోవచూపువారని.........................మత్తయి 15:14
3. పరిసయ్యులు, సద్దుకయ్యులు పులిపిండివారని.................................మత్తయి 16:6,11
4. సుంకరులు, వేశ్యలకన్నా హీనమైనవారని.........................................మత్తయి 21:31
5. వేషధారులు, శోధకులని.....................................................................మత్తయి 22:18
6. లేఖనములు, ఎలోహీం శక్తిని ఎరుగనివారని.........................................మత్తయి 22:19
7. అంధులైన మార్గదర్శకులని.................................................................మత్తయి 23:16
8. అవివేకులారా! అంధులారా అని............................................................మత్తయి 23:17
9. సర్పములారా! సర్పసంతానమా అని......................................................మత్తయి 23:33
10. నరహంతకులని.....................................................................................మత్తయి 23:34

తిడుతూ ఉండేవాడు. యూదులంటే గొప్ప అని మాట్లాడువారు సరిగా లేఖనములు ఎరుగని వారు మాత్రమే. యూదుల్లో రెండురకాలు ఉన్నారు. మేము ఇద్దరి గూర్చి వ్రాస్తున్నాము. యూదుల్లోని మంచి వారి లిస్ట్ అటులనే యూదులలోని నీచమైన వారి లిస్ట్ రెండూ మా దగ్గర ఉన్నాయి. గనుక రెంటినీ మిక్స్ చేసి మాట్లాడవద్దు. వాక్యమును సరిగా విభజించి బోధించుట మంచిబోధకుని పనియై యున్నది.

27 పుస్తకములు ఎందుకు వ్రాయబడినవంటే 39 పుస్తకాలలోని సంగతులు అర్థం కాక సతమతమవుతున్న యూదుల కొరకు లేఖనములు బాగుగా ఎరిగిన అపోస్తలులు వ్రాసారు. ఎవడో మతిభ్రమించినవాడు, బుద్ధిహీనుడు తప్ప మిగతావాడెవడూ 27 పుస్తకాలలో తప్పులున్నవని చెప్పడు. అసలు బైబిలును రెండు ముక్కలుగా (39 వేరని, 27 వేరని) విభజించి బోధించువాడు సాతాను ఏజెంట్ మాత్రమే.

లేఖనములెరుగని యూదులు అసూయపరులు: అపోస్తలులు సువార్తచేయుచున్న కాలంలో వారు సువార్తను వినకపోగా, నమ్మకపోగా వినేవారికి నమ్మేవారికి ఎన్నోరకాలుగా అడ్డుబండలుగా జీవించారు. అన్యులు మారిపోతూ యషువను మెస్సీయగా స్వీకరిస్తూ నిత్యజీవమునకు వారసులు అవ్వుతుంటే (అ॥కార్య 13:46-48) చూసి ఓర్వలేక, భారమైన కాడివంటి సున్నతి అన్యజనులు సున్నతిపొంది మోషే నియమించిన ఆచారం ప్రకారం నడిస్తే వారికి రక్షణ లేకపోతే రక్షణ వారికి ఉండదు అంటూ అసూయ బోధలు చేయడం (అ॥కార్య 15వ అధ్యాయం) మొదలెట్టారు. సౌలు ఎక్కడ బోధచేస్తుంటే అక్కడికి వెళ్ళి అల్లర్లు సృష్టించారు అ॥కార్య **13**:44,45, **14**:4,5,19,20, **17**:4,5-9,13, **18**:6,12, **19**:9,23, **20**:3,19, **21**:27- **22**:22-24, నేడు మనమధ్య జరుగుతున్న భాగోతపు బోధకూడా ఇదే. అందుకే అన్యజనులను సున్నతి పొందమంటున్నారు. 27 పుస్తకాలను నమ్మవద్దంటున్నారు. యషువను కేవలం ఒక ప్రవక్తగానే అంగీకరించమంటున్నారు. ఈ చెత్తబోధ అపోస్తలుల కాలంలోనే ఉంది. ఇదేమీ పెద్ద గొప్పబోధేమీ కాదు.

మెస్సీయ $3^{1/2}$ సం॥లు సువార్తచేయుచున్న రోజుల్లో లేఖనములు ఎరుగనియూదులు ఆడిన నాటకాలు ఎన్నో ఉన్నాయి. అవి మీకు తెలియాలంటే మత్తయి, మార్కు, లూకా,యోహాను సువార్తలు బాగుగా చదవండి. అపోస్తలులు $3^{1/2}$ సం॥లు యూదులకు సువార్త చేసిన కాలములో లేఖనములు ఎరుగనియూదులు ఆడిన నాటకాలు మీకు అర్థం కావాలంటే అపోస్తలుల కార్యములు + పత్రికలు చదవండి.

మరలా మరలా వ్రాస్తున్నాను క్రొత్తనిబంధన 27 పుస్తకములు లేఖనములు అర్థంకాని యూదులకొరకే వ్రాయబడినవి. యరూషలేములో కాపురమున్న భక్తిగల యూదులు పెంతెకోస్తురోజున జరిగినసన్నివేశమునకు తోరాలో (ధర్మశాస్త్రము) ఏముందో తెలుసుకోకుండా, అపహాస్యము చేసారు (అ॥కార్య 2:5-13) దానికి తోరా (ధర్మశాస్త్రము) అంటే 39 పుస్తకములు ఎంతో చక్కగా ఎరిగిన కేఫా (పేతురు) సమాధానం చెప్పాడు. 39 పుస్తకాలలోఒకటైన యోవేలుప్రవచనం వివరించగా, అపహాస్యం ఎగిరిపోయి వాక్యంతో హృదయంలో పొడవబడి సహోదరులారా! మేమేమి చేతుమని అడిగి, కేఫా (పేతురు) చెప్పినట్లుగా విని 3000 మంది యషువను మెస్సీయగా అంగీకరించి యషువమెస్సీయ నామమున బాప్తిస్మం పొంది అపోస్తలుల బోధను సహవాసమును వెంబడించారు. అదేవిధంగా యూదులకు అర్థంకాని అనేకమైన విషయాలు 39 పుస్తకాల్లోంచి తీసిచూపించి వాటినే 27 పుస్తకాలుగా వ్రాసారు. అందులో అన్యజనులకు సున్నతి అవసరంలేదనే సంగతిని (అ॥కార్య 15:15-20) వివరించుట జరిగినది. ఈ తప్పుడు యూదుల యొక్క నీచమైన ఆలోచనలన్నీ 27 పుస్తకాలలో వ్రాయబడినవి గనుక నేటి ఈ తప్పుడు యూదులు 27 పుస్తకాలను చదవొద్దని, వాటిలో ఏవేవో తప్పులున్నవని, ఒకదానితో వేరొకటి సరిపోవడంలేదని, ఎవరో కల్పించి వ్రాసేసారని సోది వ్రాతలు వ్రాస్తూ భ్రమపరచడానికి ప్రయత్నిస్తున్నారు. కాని వాస్తవంగా 27 పుస్తకాలు చాలా జాగ్రత్తగా చదివిననాడే 39 పుస్తకాలలోని సంగతులు అర్థం కాగలవు.

మత్తయి సువార్త లేఖనములెరుగని యూదుల కనువిప్పు కొరకు వ్రాయబడింది. 39 పుస్తకాలలోని 48 నుండి 50 ప్రవచనములు ఎత్తి మత్తయి వ్రాసాడు. ఆనాటి లేఖనములెరుగని యూదులు యషువను మెస్సీయగా అంగీకరించలేని వారికొరకే మత్తయి యషువే మెస్సీయ అని ఋజువు చేస్తూ వ్రాసాడు. అందులో ఒక ప్రవచనం:యెషయా 7:14 దానినే మత్తయి 1:22లో ఎత్తి వ్రాసాడు ఇది నేను వ్రాసింది కాదు లేక ఎవరో వ్రాసింది కాదు. సాక్షాత్తు లేఖనములు బాగుగా ఎరిగిన యూదుడైన మత్తయి వ్రాసినది.

యెషయా 7:14 హెబ్రీలో అల్మా అని ఉందని అన్నారు. అల్మా అంటే కన్యక కాదని అన్నారు కుమార్ రాజా వారు. కాదు కన్యక అని హెబ్రీ, క్యాథలిక్, ప్రొటెస్టంట్ బైబిళ్ళ ద్వారా క్రిందటి పత్రికలో మీకు చూపించాను. ఇప్పుడు కూడా చూడండి. అల్మా అంటే కన్యక అని మాత్రమే అర్థమని ఈ క్రింది వచనములు తెలియపర్చుచున్నవి: చూడండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఆది 24:43 | అల్మా | The virgin | చిన్నది | చిన్నదానితో |
| 2. | నిర్గమ 2:8 | అల్మా | The maid | బాలిక | చిన్నది |
| 3. | కీర్తనలు 68:25 | అల్మా | The Damsels | యువతులు | కన్యకలు |
| 4. | సామెతలు 30:19 | అల్మా | A mid | యువతి | కన్యక |
| 5. | ప॥గీ 1:3 | అల్మా | The virgin | యువతులు | కన్యకలు |
| 6. | ప॥గీ 6:8 | అల్మా | virgins | యువతులు | కన్యకలు |
| 7. | యెషయా 7:14 | అల్మా | A virgin | యువతి | కన్యక |

దానికి కౌంటర్‌గా కుమార్ రాజాగారు వ్రాసిన లెటర్ మీరే చూడండి.

**from Kumar Raja** <shema_yahuda@yahoo.com>
hide details Dec 25 (4 days ago)
reply-to shema_yahuda@yahoo.com
**to "Bro. Isaac E. Kusuma"** <isaacekusuma@gmail.com>
date Dec 25, 2008 2:26 PM
subject Re: Hellow...Where are you?

if u say that ALMAH means virgin then what is the meaning of BETHULA in hebrew. in isaiah 62:5 the word virgin has been translated from the BETHULA. and also in gen 24:16. check this first. if isia 7:14 is almah then why it is not writtened the same text word in 62:5 and gen 24"16?. in greek it was translated as parthenos. there is no greek words to translate for both almah and bethula. so find it. virgin means a young woman who doesnt have any physical contact with any men. explain in ur magazine to whom the isaiah 7:14 belongs to ?

పై ఏడు రిఫరెన్సులకి ఖంగుతిన్న కుమార్ రాజావారు (ఊసరవెల్లిలా) రంగుమార్చి బెతులా అంటున్నారు. ఇప్పుడు అర్థమవుతుంది గదా! ఎవరు జంప్ (కప్పదాట్లు దాటుతున్నారో?) చేస్తున్నారో? మీరేదో చెప్పేస్తే మేము మీ విశ్వాసులవలె వాక్యంలో చూసుకోకుండా, నిర్ధారించుకోకుండా ఎవరినీ నమ్మము. గనుకనే మీరు చెప్పినది తప్పు అని ఋజువు చేస్తున్నాము. బెతులా అని అనినా, అల్మా అనినా కన్యక అనేనండి. చూడండి ఈ 50 రిఫరెన్సులు. **అది కేవలం ఒక పర్యాయపదం**. ప్రపంచంలో ఎవరినైనా ఋజువు చేయమని సవాల్ విసిరిన పెద్దమనిషి, తన మాటకు ఎక్కడ కట్టుబడి ఉన్నాడు? అతడు పత్రికలో వ్రాసిన మాటలకు - ఇప్పుడు ఇ-మెయిల్‌లో వ్రాసిన లెటరుకు ఏమైనా సంబంధం ఉందంటారా? పాఠకులైన మీరే పరీక్షించుకోండి. బెతులా అనినా కన్యక అని మాత్రమే అర్థమని ఈ క్రింది 50 వచనములు తెలియపర్చుచున్నవి:

| | తోరా రిఫరెన్సులు | హెబ్రీ | ఇంగ్లిష్ | RCM బైబిల్ | ప్రొటెస్టెంట్ బైబిల్ |
|---|---|---|---|---|---|
| 1. | ఆది 24:16 | బెతులా | A virgin | కన్య | కన్యక |
| 2. | నిర్గమ 22:16 | బెతులా | A maid | కన్య | కన్యక |
| 3. | నిర్గమ 22:17 | బెతులా | Virgins | కన్య | కన్యక |
| 4. | లేవీ 21:3 | బెతులా | A virgin | పెళ్లికాని | కన్యక |
| 5. | లేవీ 21:14 | బెతులా | A virgin | వనిత | కన్యక |
| 6. | ద్వితీ 22:19 | బెతులా | A virgin | యువతి | కన్యక |
| 7. | ద్వితీ 22:23 | బెతులా | Virgin | స్త్రీ | కన్యక |
| 8. | ద్వితీ 22:28 | బెతులా | Virgin | కన్య | కన్యక |
| 9. | ద్వితీ 32:25 | బెతులా | Virgin | యువతులు | కన్యక |
| 10. | న్యాయాధి 19:24 | బెతులా | A maiden | కన్నె | కన్యక |
| 11. | న్యాయాధి 21:12 | బెతులా | Virgins | కన్నెలు | కన్యకలైన |
| 12. | 2సమూయేలు 13:2 | బెతులా | A virgin | కన్య | కన్యక |
| 13. | 2 సమూయేలు 13:18 | బెతులా | Virgins | కన్యలు | కన్యకలైన |
| 14. | 1 రాజులు 1:2 | బెతులా | Virgin | పడుచు | చిన్నదాని |
| 15. | 2 రాజులు 19:21 | బెతులా | The virgin | ఓయి/యరూషలేము | కన్యక |
| 16. | 2 కొరింథీ 36:17 | బెతులా | Maiden | యువతులు | యువతులు |
| 17. | ప్రసంగి 2:2 | బెతులా | Virgins | కన్నెలు | కన్యకలు |
| 18. | ప్రసంగి 2:3 | బెతులా | Virgins | కన్నెలు | కన్యకలు |
| 19. | ప్రసంగి 2:17 | బెతులా | The virgin | యువతులు | కన్యకలందు |
| 20. | ప్రసంగి 2:19 | బెతులా | Virgins | యువతులు | కన్యకలు |
| 21. | యోబు 31:1 | బెతులా | A maid | యువతి | కన్యకలు |
| 22. | కీర్తనలు 45:14 | బెతులా | The virgins | రాజకుమారి | కన్యకలు |
| 23. | కీర్తనలు 78:63 | బెతులా | Maidens | యువతులు | కన్యకలకు |
| 24. | కీర్తనలు 148:12 | బెతులా | Maidens | యువతి | కన్యలు |
| 25. | యెషయా 23:12 | బెతులా | Virgins | కుమార్తె | కన్యకలను |
| 26. | యెషయా 23:12 | బెతులా | Virgin | నగరమా | కన్యక |
| 27. | యెషయా 37:22 | బెతులా | The virgin | కన్య | కన్యక |
| 28. | యెషయా 47:1 | బెతులా | O virgin | కుమారి | కన్యక |
| 29. | యెషయా 62:5 | బెతులా | A virgin | కన్య | కన్యకను |
| 30. | యిర్మీయా 14:17 | బెతులా | A maid | యువతి | కన్యక |
| 31. | యిర్మీయా 14:17 | బెతులా | The virgin | కుమార్తెలు | కన్యక |
| 32. | యిర్మీయా 18:13 | బెతులా | The virgin | ఇశ్రాయేలీయులు | కన్యక |
| 33. | యిర్మీయా 31:4 | బెతులా | O virgin | ఇశ్రాయేలీయులు | కన్యక |
| 34. | యిర్మీయా 31:13 | బెతులా | The virgin | యువతులు | కన్యకలు |
| 35. | యిర్మీయా 31:21 | బెతులా | O virgin | ఇశ్రాయేలీయులు | కుమారి |
| 36. | యిర్మీయా 46:11 | బెతులా | O virgin | జనులారా | కన్యక |
| 37. | యిర్మీయా 51:22 | బెతులా | The maid | బాలిక | కన్యకలను |
| 38. | విలాప 1:4 | బెతులా | Virgins | యువతులు | కన్యకలు |
| 39. | విలాప 1:15 | బెతులా | The virgin | యువతులు | కన్యక |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 40. | విలాప 1:18 | బెతులా | My virgins | యువతి | కన్యకలు |
| 41. | విలాప 2:10 | బెతులా | The virgins | యువతులు | కన్యకలు |
| 42. | విలాప 2:13 | బెతులా | O virgin | కుమారి | కన్యక |
| 43. | విలాప 2:21 | బెతులా | My virgins | యువతి | కన్యకలు |
| 44. | విలాప 5:11 | బెతులా | The maids | కన్నెలు | కన్యకలను |
| 45. | యెహెజ్కేలు 9:6 | బెతులా | Maids | యువతులు | కన్యకలను |
| 46. | యెహెజ్కేలు 44:22 | బెతులా | Maidens | కన్యలు | కన్యకలనై |
| 47. | యోవేలు 1:8 | బెతులా | A virgin | వధువు | యౌవనురాలు |
| 48. | ఆమోసు 5:2 | బెతులా | The virgin | కన్య | కన్యకైన |
| 49. | ఆమోసు 8:13 | బెతులా | virgins | యువతి | కన్యకలు |
| 50. | జెకర్యా 9:17 | బెతులా | The maids | యువతి | యౌవన స్త్రీలు |

1. పరిశుద్ధ లేఖనములు: మత్తయి 1:23 యువతి (ఫుట్‌నోట్ : పెండ్లికాని కన్య)
2. పవిత్ర గ్రంథము : యెషయా 7:14 కన్య మత్తయి 1:23 కన్య
3. అధ్యయన బైబిలు : యెషయా 7:14 కన్యక మత్తయి 1:23 కన్యక

27 పుస్తకాలలో తప్పులున్నాయనుట మంచిది కాదు. అట్లైనచో మీ 39 పుస్తకములలో మెస్సీయను గూర్చిన ప్రవచనములు ఎన్ని ఉన్నవో లిస్ట్ మాకు పంపించండి. మా పత్రిక సైజు పెద్దది గనుక వాటిని మీరు పంపినట్లే ప్రచురిస్తాము.అందులోనుండే మీరు యషువను మెస్సీయగా ఎందుకు నమ్మవలసివస్తుందో ఋజువు పరుస్తాము. మీ వ్రాతలనుబట్టి, మీరు నేర్చుకొనిన బోధనుబట్టి చూస్తుంటే మీకు కొన్ని విషయములు మాత్రమే తెలుసు గాని మెస్సీయను గూర్చి అన్ని విషయములూ మీకు తెలియవని అర్ధం అవుతుంది. మీ రబ్బీలు వారి పుస్తకాలలో మెస్సీయను గూర్చి 348 ప్రవచనాలున్నట్లు వ్రాసారు. యషువను మెస్సీయ కాడు అనేది మీ మెయిన్ బోధ గనుక మీరే మెస్సీయకు సంబంధించిన ప్రవచనముల లిస్ట్ పంపించవలసిఉంది. అటులనే మీరు వ్రాసిన 70 వారములు సుద్దతప్పు మీరు తోరాలో (ధర్మశాస్త్రము) చాలా అగ్రగణ్యులుగా మాట్లాడుచున్నారు గనుక ఆదాము నుండి మలాకీ వరకు గల టైమ్‌లైన్ ఒకటి పంపండి. చాలా సింపుల్‌గా మన సమస్య పరిష్కారం అయ్యిపోతాది. మీ సబ్జెక్ట్‌కి సంబంధించిన వివరాలన్నీ మా దగ్గర ఉన్నాయి. కాని మా సమాధానములు మీకు సంతృప్తికరంగా ఉండవు. గనుక మీరు చూపించిన రిఫరెన్సుల్లోనుండే మీ సందేహములను తీర్చగలం. అది మీకూ మాకూ పాఠకులకు కూడా చాలా అవసరం.

**సహో॥ కుమార్ రాజా గార్కి నా వ్యక్తిగత జవాబు:-** మీరు మా ఇంటికి వచ్చేవరకూ మీ బోధగూర్చి నాకు తెలియదు. మీరు యషువ మెస్సీయను నమ్మిన సహోదరులనే **"సహోదరులతో పోరాడను సాతానుతోనే నా పోరాటము"** అన్నాను. కాని మీరు యషువను మెస్సీయగా నమ్మని వారని తెలిసిన తర్వాత మీ బోధను నేను 100% వ్యతిరేకిస్తున్నాను. అయినా సహోదరులని ఎందుకు వ్రాస్తున్నానో తెలుసా? కయీను-హేబెలు సహోదరులు: యాకోబు-ఏశావు సహోదరులు: ఇస్సాకు -ఇష్మాయేలు సహోదరులు: ఒకే తండ్రి బిడ్డలు. అలాగే మనమూ సహోదరులమే. అయిననూ మీ బోధను నేను వ్యతిరేకిస్తున్నాను.

సత్యమునకు - అసత్యమునకు వివాదం జరిగినపుడు అసత్యసంబంధులు ఉద్రేకపరులై దేహంపై దాడిచేస్తారని మా 66 పుస్తకాలు చెప్తున్నాయి. అవి మీ 39 పుస్తకాలలో కూడా చూడవచ్చు. అందుకే గదా! ప్రవక్తలను చంపేవారు, శిక్షించేవారు, హింసించేవారు, బైబిల్లో భక్తులు కొట్టించుకున్నారు గాని ఎవర్నీ కొట్టలేదు. ఒక వ్యక్తిని కొట్టాలని గాని లేక వేరేగా బాధించాలని గాని ఆలోచిస్తే అది సాతాను ప్రేరేపణ అవుతుంది. వెలుగు ఖండించక మానదు అది చీకటిలో జీవించేవారికి అభ్యంతరం గనుక వెలుగును ఎవరూ ఇష్టపడరు. పైగా దానిని ఆర్పివేయడానికి ప్రయత్నిస్తారు. అనుభవం పాఠాలు నేర్పుతాయి గనుక ఎవరి జాగ్రత్తలలో, ఎవరి హద్దులలో వారు ఉండాలి, ఉంటారు. సహోదరుడా! పత్రిక రిజిస్ట్రేషన్ అవ్వకుండా పేరుపెట్టిగాని వేరే విధంగా గాని ఎవరిమీదైనా ఏమైనా వ్రాసినా, ఎవరి విశ్వాసమునైనా కించపరచినా వారు కేస్ వేస్తే చాలా ప్రమాదంలో చిక్కుకోవలసివస్తాదని సహోదరునిగా ఆ బాధ నేను అనుభవించి మీకు చెప్పాను. కాని మీరు దానిని వక్రీకరించుకున్నారు. మంచి చెప్పినా చెడు ఎదురయ్యే రోజులలో ఉన్నాం. నేను మాత్రం వ్రాసేది బోధవరకే: మీ వ్యక్తిగత విషయాలు నాకు అనవసరం. మీ బోధను మేము అంగీకరించం. మా బోధనుగూర్చి ఎవరు తప్పుగా వ్రాసినా, వారికి మేము వాక్యము ద్వారా సమాధానం వ్రాసి వదిలేస్తాం అంతే.

మాట్లాడితే ఆర్.సి.యమ్ బైబిల్ అంటున్నారు. ఒక్కసారి ఈ వచనాలు చూడండి

లూకా 1:27: ఆ దేవదూత దావీదు వంశస్థుడగు యోసేపు **వివాహము** చేయబడి కన్యక యొద్దకు పంపబడెను. ఆమెపేరు మరియమ్మ **(వివాహము చేయబడినదా? ప్రధానము చేయబడినదా?)**

మత్తయి 1:18: యేసుక్రీస్తు పుట్టుక రీతి ఎట్టిదని ఆయన తల్లియైన మరియమ్మకు యోసేపుతో **వివాహమైనది (వివాహం అయ్యిందా? ప్రధానం చేయబడిందా?)**

యెషయా 7:14 అనేక ఇంగ్లీషు బైబిళ్ళలో a virgin shall conceive (కన్యక గర్భము ధరించును) అని భవిష్యత్తులో జరగబోయే దానిని గూర్చి చెపుతుంది. అంతేగాని అక్కడ యెషయా భార్య గురించి కాదు. యెషయా భార్యకి ఎంతమంది పిల్లలున్నారు అని అడిగితే మీరు చెప్పగలరా? యెషయా 8:18లో "ఇదిగో నేనును, యావె నాకిచ్చిన పిల్లలును" అంటున్నాడు గదా! యెషయాకి ఎంతమంది పిల్లలు?

ప్రవచనాలు అపార్థాలు అంటూ యెషయా 7:14, మీకా 5:2, హోషేయ 11:1, యిర్మియా 31:15, కీర్తనలు 2: మొ॥గు కొన్ని తీసుకొని అవి అసలు ప్రవచనాలే కావని మీ వాదము, బోధ. అందుకే మీ దృష్టిలో ఏవి మెస్సీయాకు సంబంధించిన ప్రవచనములో మీరు నమ్మిన 39 పుస్తకాలలో చూపిస్తే, దాంట్లోంచే మీ తప్పుడు బోధను మేము వివరించి చెప్పగలము. అది ఇద్దరికీ చాలా సులభమైన మార్గము.

యెషయా 7:14లో మీరు ఫెయిల్ అయ్యారు. అది స్త్రీ కాదని తేలిపోయింది. మేము చూపిన 7+50=57 వచనాలలో అది కన్యక (అల్మా అనినా, బెతులా అనినా కన్యక అని ఋజువులు చూపాము) అని తేలిపోయింది. గనుక అక్కడ మీరు బోధిస్తుంది అబద్ధమని ఋజువు అయ్యింది. మీ అబద్ధమును కవర్ చేసుకోవడానికి హెబ్రీ బైబిల్ అన్నారు. కాని హెబ్రీలోను కన్యక అనే ఉంది.

మీకా 5:2 లో ఏలబోవువాడు. నిజమే ఆయన ఏలుచూనే ఉన్నాడు. మెస్సీయ ఇప్పుడు ఎక్కడున్నాడు? ఏమిచేస్తున్నాడో మీకు అర్ధం కావాలంటే 27 పుస్తకాలలోనే ఉన్నాడు. కళ్ళు తెరిచి చదువుకోండి. ఎందుకు చనిపోవలసివచ్చిందో మీకు అర్ధం కావాలంటే "మెస్సీయను గూర్చిన పూర్తి ప్రవచనాలు ముందు మీరు మాకు పంపాలి" వాటిలోనుండే ఆయన ఎందుకు చనిపోయాడో వివరంగా చెప్తాము. దానియేలు 9:27 దగ్గర మీరు అబద్ధపు వ్రాతలు వ్రాసారు. ఎందుకంటే మెస్సీయ అర్ధవారమున (అంటే 70వ వారమున) బలిని నైవేద్యమును నిలిపివేయాలి. అది ఎలా జరిగిందో మేమేగదా మీకు చెప్పాలి. యూదుల మోసపు బోధలలో హఫ్తారా చదివేటప్పుడు యెషయా 53వ అధ్యాయం ఎందుకు తీసివేసి చదువుతున్నారో మీకు తెలుసా? అదీ చూద్దాం.

హోషేయ 11:1 లో ఇశ్రాయేలునే కుమారుడని ఐగుప్తునుండి పిలవడం ఏమిటి? మెస్సీయను కుమారుడని ఐగుప్తునుండి పిలవలేదా? చదవండి మత్తయి 2:13-15, మీకు బైబిల్ టైపాలజీ తెలుసా? యోసేపు, మోషే, ఇస్సాకు, బోయజు మొ॥గు వారి జీవితాలలోనూ జరిగాయి. అప్పుడు వాళ్ళ జీవితాలలో జరగడమే కాదు. 2000 సం॥ల క్రిందట మెస్సీయ జీవితంలో జరగడాన్కి అవి ముంగుర్తులుగా ఉన్నవి. మోషే వంటి ప్రవక్త అన్నప్పుడు మోషే జీవితంలో జరిగిన సన్నివేశములు మెస్సీయ జీవితంలో జరగనవసరంలేదా? గనుక మీరేదో ప్రపంచానికే మేధావులమనే భ్రమలోపడి తప్పుడు వ్రాతలు వ్రాయకండి. కుమారుడు అంటే ఇశ్రాయేలీయులనే కుమారుడంటున్నారు. మెస్సీయకు ప్రవచనంగా మీరు చూపిన ఆది 49:8,9 వచనాల్లో "నాకుమారుడా" అనేమాట మెస్సీయకు ఎలా వర్తిస్తుంది? మీరు వ్రాసే వ్రాతలలో తప్పులు పట్టడం మాకు చేతనవ్వదా? వీటికి సమాధానం ఏమిటి? మేము వాక్యం చూపిస్తే దానికి ఏవేవో కథలు అల్లుతున్నారు. అందుకే మీరే మెస్సీయకు సంబంధించిన ప్రవచనములు చూపించండి. అప్పుడు మీరు చూపించే రిఫరెన్సుల నుండే మిమ్మును నోరు ఎత్తనివ్వకుండా చేయగలము.

70 వారాల గురించి 70 తీరీలు ఉన్నాయా? అందులో మీరు చెప్పేది ఎన్నో తీరి? మీరు చెప్పింది తల- తోక లేని తీరి. అందుకే మీరు ఆదాము దగ్గరనుండి మలాఖి వరకూ గల టైమ్‌లైన్ యివ్వాలి. మీ దగ్గర లేకపోతే నాదగ్గర ఉంది., మీరు చూపించిన సం॥రాలు అన్నీ అబద్ధపు లెక్కలు. 39 పుస్తకాలే సత్యము అని గోల చేస్తున్న మీకు ఏ ఏ పుస్తకం ఎప్పుడు వ్రాయబడిందో ఎవరు వ్రాసారో చెప్పగలరా? వాటి టైమ్‌లైన్+ ఔట్‌లైన్స్ ఇవ్వగలరా? 39 పుస్తకాలలో ఎన్నో తప్పులున్నాయి. చూపించమంటారా? మీరు సరిదిద్దగలరా? లేక సరిదిద్దించగలరా? చెప్పండి చూద్దాం. అయితే ఈ క్రింది ఆరింటికి జవాబు చెప్పండి.

1.. 2 సమూ 24:1 × 1 దిన 21:1 = యావెయా / సాతానా?
2. 2 సమూ 24:13 × 1 దిన 21:12 = కరవు 7సం॥లా / 3 సం॥లా?
3. 2 దిన 36:9 × 2 రాజులు 24:8 = 8 సం॥రాలా? / 18సం॥రాలా?
4. 2 సమూ 10:18 × 1 దిన 19:18 = 700 కాల్బలమా / 7000 కాల్బలమా?
5. 1 రాజులు 7:26 × 2 దిన 4:5 = 9 గరిశెలా / 30 పుట్లా
6. 2 దిన 9:25 ×1 రాజులు 4:26 = 4 వేల శాలలా/ 40 వేల శాలలా?

27 పుస్తకాల్లోనే అవకతవకలు అని గోలచేస్తున్నారు కదా! మరి 39 పుస్తకాలలో ఉన్న అవకతవకల సంగతేమిటి? ఇంకా చాలా ఉన్నాయి చూపిస్తాను. మీరు హెబ్రీ పండితులుగదా! హెబ్రీ బైబిలు నుండిచెప్పండి సమాధానం. ఒకతను 100 వాక్యాలు తోరాకి పొంతనలేనివి వ్రాసాడు. అవి మీ తోరాలోనే ఉన్నాయి. వాటికి సమాధానం చెప్పగలరా? సున్నతిలేనివాడు అన్యుడు అంటరానివాడు, నరకపాత్రుడు అని వ్రాసారే! మరి అలాంటివాళ్ళ యింట్లో ఆతిథ్యం తినడం ఏమవుతుంది? అంటే తిండి దొరికే సరికి ఏశావుల్లా మారిపోతారన్నమాట. మీరు కట్టింది సునగోగా? మేము కట్టింది సమాధా? మాది దొరల సొమ్మంటారు. మరి మీ సొమ్మెవరిది? ఎవరి సొమ్ముతో మీరు సునగోగు కట్టారు? చూడండి సహోదరుల్లారా! నాకు ఇండియాలోనే కాదు ఇంటర్నేషనల్‌గా గొఱ్ఱెలు ఉన్నాయి. నాకు సొమ్ములు ఎక్కడనుండయినా వస్తాయి. అవి నా బోధ విన్నవారు లేక నాకులా బోధించే నా సహోదరులు పంపే సొమ్ము. ఆ సొమ్ము ఎంగిలి, అశుద్ధము, దాసత్వము అని మీరనుకుంటే మీరు నా యింటికి వచ్చి తిన్నది అదే అవుతుంది. గనుక ఇంగితజ్ఞానము (Common Sense) లేని వ్రాతలు వ్రాయకండి. పరిశుద్ధనామము ప్రకటిస్తున్నామంటూ పనికిమాలిన మాటలు వ్రాస్తున్నారు. మీరు బోధించే బోధకు తలయేదో తోక ఏదో కూడా మీకు తెలియదు. కొంచెం నేర్చుకునేసరికి ఇక ప్రపంచంలో ఎవరూ మాకు సాటిరారు అన్నట్లు ప్రవర్తించకండి. మీ స్వనీతిని వదిలి పరమతండ్రి నీతిని వెదకడం నేర్చుకోండి. మూర్ఖుడా అని వ్రాస్తున్నారు. అదేమాట నేను వ్రాస్తే మీరు ఏమంటారు? అంటే మీకు పెద్ద-చిన్న గౌరవం తెలియదన్నమాట. ఇదేనా మీ తోరా మీకు నేర్పింది? తోరాలో యిలాగే ఉందా? (చదవండి ఈ వాక్యం లేవీ 19:32) ముందు వినయం, విధేయత నేర్చుకోండి. అలాంటి పనికిమాలిన మాటలు ఇంకొకసారి వ్రాస్తే మీ రిజిస్ట్రేషన్ లేని పత్రికను D.P.R.O (District Public Relations Officer) విజయవాడ వారు మీ పత్రికను మూయించివేస్తారు. రిజిస్ట్రేషన్ లేకుండా పత్రికను నడిపితే ఏమవుతుందో ఎవరినైనా లాయర్‌ను అడిగి తెల్సుకోండి. దానిని ILLEGAL అంటారు. ధర్మశాస్త్రం ప్రకారం నడిచేవారు ILLEGAL పనులు చేయకూడదు. అది పరమతండ్రికే అసహ్యం. అసలు మీలో పరమతండ్రి సేవకులకున్న లక్షణాలు మచ్చుకైనా కనపడడంలేదు. గాలికి తిరుగుతున్నట్లు ఎందుకు తిరుగుతున్నారో మీకే తెలియకున్నది.

అడగండి జవాబు చెప్తాను అని వ్రాసారు గదా! అడుగుతున్నాం. చెప్పండి

1. మీ సలహాలు, విమర్శలు, ప్రశ్నలు వ్రాయండి. సమాధానమిస్తాను. సందేహముంటే అడగండి చెబుతా! దీపవృక్షం 2008 2. కాబట్టి మీ సందేహములు, సద్విమర్శలు వ్రాయండి దీపవృక్షం 2008 4వ పేజీ ఒక్కసారి మీరు వ్రాసిన వ్రాతలు చూడండి. ముందు మాటమీద నిలబడడం నేర్చుకోండి.

## 2009 పెంతెకోస్తు పండుగ లెక్కింపు

| 1వ దినము<br>ఆదివారము | 2వ దినము<br>సోమవారము | 3వ దినము<br>మంగళవారము | 4వ దినము<br>బుధవారము | 5వ దినము<br>గురువారము | 6వ దినము<br>శుక్రవారము | 7వ దినము<br>శనివారము |
|---|---|---|---|---|---|---|
| | | | | నీసాను 1<br>మార్చి 26 | నీసాను 2<br>మార్చి 27 | నీసాను 3<br>మార్చి 28 |
| నీసాను 4<br>మార్చి 29 | నీసాను 5<br>మార్చి 30 | నీసాను 6<br>మార్చి 31 | నీసాను 7<br>ఏప్రిల్ 1 | నీసాను 8<br>ఏప్రిల్ 2 | నీసాను 9<br>ఏప్రిల్ 3 | నీసాను 10<br>ఏప్రిల్ 4 |
| నీసాను 11<br>ఏప్రిల్ 5 | నీసాను 12<br>ఏప్రిల్ 6 | నీసాను 13<br>ఏప్రిల్ 7 | నీసాను 14<br>ఏప్రిల్ 8<br>పస్కా | నీసాను 15<br>ఏప్రిల్ 9<br>పు.రో.ప 1 | నీసాను 16<br>ఏప్రిల్ 10<br>పు.రో.ప 2 | నీసాను 17<br>ఏప్రిల్ 11<br>పు.రో.ప 3 |
| నీసాను 18<br>ఏప్రిల్ 12<br>పు.రో.ప 4<br>1 | నీసాను 19<br>ఏప్రిల్ 13<br>పు.రో.ప 5<br>2 | నీసాను 20<br>ఏప్రిల్ 14<br>పు.రో.ప 6<br>3 | నీసాను 21<br>ఏప్రిల్ 15<br>పు.రో.ప 7<br>4 | నీసాను 22<br>ఏప్రిల్ 16<br>5 | నీసాను 23<br>ఏప్రిల్ 17<br>6 | నీసాను 24<br>ఏప్రిల్ 18<br>7<br>1వ వారపు వి.ది |
| నీసాను 25<br>ఏప్రిల్ 19<br>8 | నీసాను 26<br>ఏప్రిల్ 20<br>9 | నీసాను 27<br>ఏప్రిల్ 21<br>10 | నీసాను 28<br>ఏప్రిల్ 22<br>11 | నీసాను 29<br>ఏప్రిల్ 23<br>12 | నీసాను 30<br>ఏప్రిల్ 24<br>13 | జీవ్ 1<br>ఏప్రిల్ 25<br>14<br>2వ వారపు వి.ది |
| జీవ్ 2<br>ఏప్రిల్ 26<br>15 | జీవ్ 3<br>ఏప్రిల్ 27<br>16 | జీవ్ 4<br>ఏప్రిల్ 28<br>17 | జీవ్ 5<br>ఏప్రిల్ 29<br>18 | జీవ్ 6<br>ఏప్రిల్ 30<br>19 | జీవ్ 7<br>మే 1<br>20 | జీవ్ 8<br>మే 2<br>21<br>3వ వారపు వి.ది |
| జీవ్ 9<br>మే 3<br>22 | జీవ్ 10<br>మే 4<br>23 | జీవ్ 11<br>మే 5<br>24 | జీవ్ 12<br>మే 6<br>25 | జీవ్ 13<br>మే 7<br>26 | జీవ్ 14<br>మే 8<br>27 | జీవ్ 15<br>మే 9<br>28<br>4వ వారపు వి.ది |
| జీవ్ 16<br>మే 10<br>29 | జీవ్ 17<br>మే 11<br>30 | జీవ్ 18<br>మే 12<br>31 | జీవ్ 19<br>మే 13<br>32 | జీవ్ 20<br>మే 14<br>33 | జీవ్ 21<br>మే 15<br>34 | జీవ్ 22<br>మే 16<br>35<br>5వ వారపు వి.ది |
| జీవ్ 23<br>మే 17<br>36 | జీవ్ 24<br>మే 18<br>37 | జీవ్ 25<br>మే 19<br>38 | జీవ్ 26<br>మే 20<br>39 | జీవ్ 27<br>మే 21<br>40 | జీవ్ 28<br>మే 22<br>41 | జీవ్ 29<br>మే 23<br>42<br>6వ వారపు వి.ది |
| సీవాన్ 1<br>మే 24<br>43 | సీవాన్ 2<br>మే 25<br>44 | సీవాన్ 3<br>మే 26<br>45 | సీవాన్ 4<br>మే 27<br>46 | సీవాన్ 5<br>మే 28<br>47 | సీవాన్ 6<br>మే 29<br>48 | సీవాన్ 7<br>మే 30<br>49<br>7వ వారపు వి.ది |
| సీవాన్ 8<br>మే 31<br>50<br>పెంతెకోస్తు | | | | | | |

మీరు విశ్రాంతిదినమునకు మరునాడు మొదలుకొని, అనగా అల్లాడించు పనను మీరు తెచ్చిన దినము మొదలుకొని ఏడు వారములు ఉండవలెను. లెక్కకు తక్కువ కాకుండ ఏడు వారములు ఉండవలెను. ఏడవ విశ్రాంతి దినపు మరుదినమువరకు మీరు ఏబది దినములు లెక్కించి యావెకు క్రొత్తఫలముతో నైవేద్యము అర్పింపవలెను. లేవీ 23:15,16

1. క్రొత్త సంవత్సరము నీసాన్/అబీబ్ 1 = మార్చి 25 సాయంకాలం
2. పస్కా నీసాన్/అబీబ్ 14 = ఏప్రిల్ 7 సాయంకాలం
3. పులియని రొట్టెల పండుగ నీసాన్/అబీబ్ 15 నుండి 21 వరకు = ఏప్రిల్ 8 సాయంకాలం నుండి 15 సా.
4. అల్లాడించు పనను తెచ్చుదినము నీసాన్/అబీబ్ 18 = ఏప్రిల్ 12
5. పెంతెకోస్తు దినము సీవాన్ 8 = మే 31

**గమనిక:-** ఏప్రిల్ 9నుండి 15వరకు గల పులియని రొట్టెల పండుగ దినములలో దానియేలు-ప్రకటన గ్రంథములలోని ప్రవచనములను వివరించుటకు అనుభవం కలిగిన సహోదరులు శ్యామ్ డానియెల్ గారు (చెన్నై) వచ్చుచున్నారు. గనుక ఆసక్తి గలవారందరూ వచ్చి ప్రవచనములు నేర్చుకొనవలసినదిగా కోరుచున్నాము.

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved